విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

పత్రికా ప్రకటన తేది. 07.04.2016.

# వేసవికాలంలో దొంగతనాలను నివారించడానికి కొన్ని ముఖ్య జాగ్రత్తలు

ఈ రోజు ది. 07. 04. 2017న ఉదయం నగర అడిషనల్ డి.సి.పి. క్రైమ్స్ వారి కార్యాలయంలో అడిషనల్ డి.సి.పి. క్రైమ్స్ శ్రీ రామకోటేశ్వర రావుగారు వారి సిబ్బందితోటి వేసవికాలంలో దొంగతనాలు జరుగకుండా తీసుకోవల్సిన జాగ్రత్తల గురించి చర్చించడం జరిగింది.

వేసవి కాలం వచ్చిందంటే దొంగలు పలు రకాలుగా దొంగతనాలు చేస్తూంటారు. వీటిల్లో ముఖ్యంగా మోటారు సైకిళ్ళ దొంగతనాలు, ఎ.టి.యం.ల వద్ద దొంగతనాలు, ఆటోలో దొంగతనాలు, రద్దీప్రదేశాలలో బ్యాగ్ జిప్ తెరవడం, కత్తిరించడం మరియు ఇళ్ళ దొంగతనాలు జరుగుటకు అవకాశం ఉంటుంది. ఇటువంటి దొంగతనాలు జరగటానికి మనం చేసే చిన్న చిన్న పొరపాట్లే కారణం. అనగా వాహనదారులు తమ వాహనం యొక్క తాళాన్ని దానికే ఉంచి పక్కకు వెళ్ళడం, అరిగిపోయిన తాళాలను వాడటం, రాత్రిపూట భద్రతలేని ప్రదేశాలలో పార్కింగ్ చేయడం. ఎ.టి.యంల వద్ద అందరూ చూసేవిధంగా నగదును తీసుకోవడం, మరియు ప్రక్కవారు ఎలాంటి వారో తెలుసుకోకుండా వారి సహాయం కోరడం మరియు రాత్రి సమయంలో ఇంటి తలుపులను తెరచి పడుకోవడం, అందరికి తెలిసేవిధంగా విలువైన వస్తువులను ఇంటిలో ఉంచడం వంటి చిన్న చిన్న పొరపాట్లు దొంగలకు వరంగా మారుతుంది. ఇటువంటి వాటిల్లో ప్రజలు కొన్ని చిన్న చిన్న జాగ్రత్తలను తీసుకోవడం వలన చాలా వరకు దొంగతనాలు తగ్గుతాయి.

## వాహనదారులు తీసుకోవల్సిన జాగ్రత్తలు:-

1) ముఖ్యంగా వాహనదారులు తమ వాహనాలకు వీల్ లాక్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసుకోవాలి. దీని వలన దొంగ వాహనాన్ని దొంగిలించాలని ప్రయత్నించినా వీలుకాదు.
2) రాత్రిపూట తమ వాహనాలను వీలైనంత వరకూ మీ ఇంటిలో లేదా మీకు తెలిసిన వారి ఇంటిలో లాక్ వేసుకుని భద్రపరుచుకోవాలి.
3) వాహనాలకు తాళాలు వేయకుండా రోడ్డుపై ఎక్కడ పడితే అక్కడ వదిలి వెళ్ళరాదు.
4) రాత్రిపూట నిద్రపోయేముందు మొటారు సైకిళ్ళ యొక్క తాళాలు సరిగ్గా వేసామో లేదో ఒక్కసారి చూస్కోండి. మీ వాహనాలను సురక్షితమైన స్థలాలలో పార్కింగ్ చేసుకోవాలి.
5) అరిగిన తాళాలను వాడకండి. మీ వాహనాలకు లాకింగ్ సిస్టమ్‌ను ప్రతి సంవత్సరానికి ఒక్కసారి మార్చుకోవాలి.
6) ఈ మధ్యకాలంలో మీ స్మార్ట్‌ఫోన్లలో కొత్తగా అటోమెటిక్ సెక్యూరిటీ యాప్ వచ్చింది. దీనిని మీ స్మార్ట్‌ఫోన్‌లలో ఇన్‌స్టాల్ చేసుకుంటే మీ వాహన భద్రత మరింత పెరుగుతుంది.
7) ఆయిల్ లాకింగ్ సిస్టమ్‌ను మీ వాహనాలకు ఏర్పాటు చేసుకోవాలి. దీని వలన మీ వాహనం దొంగిలించిన తరువాత కొంతదూరం తరువాత ఆగిపోతుంది.
8) సి.సి.టీవి కెమేరాలు తప్పనిసరిగా మీ ఇంటి ప్రాంగణములో మరియు రోడ్డు కనపడే విధంగా ఉండేటట్లుగా చూస్కోండి. కొంచెం ఖర్చుతో కూడుకున్న పనిఅయిన దానికన్నా ఎంతో విలువైన మీ సామాగ్రిని దొంగలపాలు కాకుండా కాపాడుతుంది.

## ఎ.టి.యం.ల వద్ద తీసుకోవల్సిన జాగ్రత్తలు:-

1) ముఖ్యంగా మీ యొక్క ఏ.టి.యం. కార్డు పిన్ నెంబర్లను వేరొకరికి చెప్పకుండా మీరే మీపిన్ నెంబర్‌ను ఉపయోగించాలి. వీలైనంత వరకూ పిన్ నెంబర్లను మార్చుకోవాలి.
2) ఏ.టి.యం.లోనికి ప్రవేశించినపుడు చుట్టుప్రక్కల నిశితముగా గమనించవలెను. అక్కడ ఎవ్వరైనా అనుమానస్పద వ్యక్తులు కనిపించిన ఎడల వీలైనంత జాగ్రత్తగా ఉండాలి.
3) ఏ.టి.యం.లో నగదును తీసుకోవడం రానప్పుడు అందులో ఉండే సెక్యూరీటి సిబ్బంది వారి సహాయం పొందాలి. అంతేకాని తెలియని వ్యక్తులను అడిగి మోసపోవద్దు.
4) ఏ.టి.యం.లలో ప్రక్కవారి సహాయం తీసుకున్న సమయంలో వారు మీకు ఇచ్చే ఏ.టియం. కార్డు మీదా కాదా అనేది సూక్ష్మంగా గమనించాలి. ఎందుకనగా వారు కార్డు మార్చే అవకాశం ఉండచ్చు.

**(మిగతా.... 2వ పేజిలో...)**

5) రాత్రి సమయాలలో వృద్దులు మరియు మహిళలు ఏ.టి.యం.లో నగదును తీసుకోవడానికి ఒంటరిగా రాకూడదు.

6) మీ ఏ.టి.యం. కార్డు పోయినయెడల వెంటనే సంబంధిత బ్యాంక్‌ను సంప్రదించి మీ అకౌంటును బ్లాక్ చేయించుకొండి. దీని వలన మీ నగదు తస్కరింపబడదు.

**ఆటోలు, సిటీబస్సులలో మరియు రద్దీప్రదేశాలలో దొంగతనాల జరుగకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలు:**

దొంగలు ఎక్కువగా రద్దీ ప్రదేశాలలో మరియు ఆటోలలో, సిటీబస్సులలో మీకు తెలియకుండా మీ మనీ పర్సులను, మీ చేతి సంచుల నుండి మరియు మీ హ్యాండ్ బ్యాగ్‌లనుండి మీతోపాటు మీప్రక్కనే ప్రయాణం చేస్తు ఆడవారు చిన్న పిల్లలను ఎత్తుకుని తోటి ప్రయాణికులు లాగా నటిస్తూ మీ మనీపర్సులను, మీ చేతి సంచుల నుండి మరియు మీ హ్యాండ్ బ్యాగ్‌ల నుండి నగదు మరియు బంగారు వస్తువులను మీకు తెలియకుండా మీ బ్యాగ్‌ల నుండి ఎంతో చాకచక్యంగా దొంగిలిస్తారు. మీరు మీ విలువైన వస్తువులు పోయినట్లు ఇంటికి వెళ్ళిన తరువాత గాని మీకు తెలియదు. అటువంటి వారి పట్ల మీరు చాలా అప్రమత్తంగా ఉండి, మీ విలువైన వస్తువులను జాగ్రత్తగా చూసుకోవాలి.

**రాత్రి మరియు పగలు ఇంటిదొంగతనాల జరుగకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలు:**

1) వేసవి కాలంలో రాత్రిపూట అందరూ ఇంటి డాబాలమీద పడుకోకుండా ఎవరో ఒకరు లేదా ఇద్దరు తప్పనిసరిగా ఇంటిలో నిద్రించే విధంగా చూసుకోవాలి.

2) మీ ఇంటి యొక్క తలుపులకు గొళ్ళాలను రాగి మరియు కాపర్ కాకుండా గట్టిగా ఉండే ఇనుముతో తయారు చేసిన వాటిని అమర్చుకొండి. అంతేకాకుండా మీ విలువైన వస్తువులను కిటికీలకు దూరంగా ఉండేటట్లు చూసుకోవాలి.

3) రాత్రిపూట తప్పనిసరిగా ఇంటి ముందు లైటు వెలిగిఉండేటట్లుగా చూసుకోవాలి.

4) మీరు ఇంటిని వదిలి ఊరు వెళ్ళేటప్పుడు తప్పనిసరిగా ఇంట్లోని విలువైన వస్తువులను మీ లాకర్లో గాని లేదా ఏదైనా సురక్షిత ప్రదేశాలలో భద్రపరుచుకోండి మీరు ఎంతకాలం ఊరు వెళ్తారో దగ్గరలోని పోలీసు ఠాణాలో వివరాలు పొందుపరచండి.

5) సి.సి.టీవి కెమేరాలు తప్పనిసరిగా మీ ఇంటి ప్రాంగణములో ఉండేటట్లుగా చూస్కోండి. కొంచెం ఖర్చుతో కూడుకున్న పనిఅయిన దానికన్నా ఎంతో విలువైన మీ సామాగ్రిని దొంగల పాలు కాకుండా కాపాడుతుంది.

6) రాత్రిపూట నిద్రపోయేముందు తలుపులు సరిగ్గా వేశామో లేదో చూస్కోండి ఒక్కోసారి మన చిన్న అజాగ్రత్త మనకి చేటు చేస్తుంది.

7) మీ దగ్గరకు అద్దె ఇంటికోసం ఎవరైనా కొత్త వ్యక్తులు వచ్చిన ఎడల వారి పూర్తి వివరాలను తెలుసుకొండి మరియు ఆ వివరాలను మీ దగ్గరలోని పోలీసు ఠాణాలో ఇవ్వండి. పోలీసువారు వారి పూర్వాపరాలు పరిశీలించి ఆ వివరాలను మీకు తెలియజేస్తారు.

8) మీ ప్రాంతాలలో క్రొత్తగా ఎవ్వరైనా అనుమానంగా సంచరిస్తుంటే డయల్ 100కు ఫోన్ చేసి వారి వివరాలను తెలియజేయండి.

ఇటువంటి కొన్ని జాగ్రత్తలను తీసుకోవడం వలన మీ విలువైన వస్తువులు దొంగలబారిన పడకుండా కాపాడుకోవచ్చు.

ఈ మధ్యకాలంలో మీ స్మార్ట్‌ఫోన్లలో కొత్తగా అటోమెటిక్ సెక్యూరిటీ యాప్ వచ్చింది. దీనిని మీ స్మార్ట్‌ఫోన్‌లలో ఇన్‌స్టాల్ చేసుకుంటే మీ వాహన భద్రత మరింత పెరుగుతుంది. ఈ స్మార్ట్ సెక్యూరిటీ యాప్‌ను ఏర్పాటు చేసుకోవడం వలన ఎవరైనా మీ వాహనం తీయడానికి ప్రయత్నించినప్పుడు మీ స్మార్ట్‌ఫోన్‌లో ఎలర్ట్ మెసేజ్ వస్తుంది. తరువాత స్టార్ట్ చేసినపుడు ఫోన్ వస్తుంది. వెంటనే మీరు అప్రమత్తం అవ్వడం వలన దొంగతనాలను అరికట్టవచ్చు.

ఈ కార్యక్రమంలో సి.సి.యస్ ఏ.సి.పిలు, సి.ఐలు, ఎస్.ఐ.లు మరియు సి.సి.యస్ సిబ్బంది పాల్గొన్నారు.

--xx--